




EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

శనివారం

04 మే 2024

పేజీలు: 02


# నేడు గుజరాత్‌తో ఆర్సీబీ ఢీ

## గెలిచిన జట్టుకే ప్లేఆఫ్స్ ఛాన్స్?





ఐపీఎల్ 2024లో నేడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గుజరాత్ టైటాన్స్ పోటీ పడబోతుంది. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానుంది. ఆర్సీబీ తమ చివరి రెండు మ్యాచ్ లలో అద్భుతంగా ఆడింది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ కూడా గెలిచేందుకు ప్లాన్ చేస్తుంది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ టీమ్ కూడా మళ్లీ విజయాలను నమోదు చేసేందుకు వ్యూహాలు రచిస్తుంది. జీటీ గత 10 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు, ఆరు ఓటములతో పాయింట్ల పట్టికలో 8 స్థానంలో ఉండగా.. ఆర్సీబీ మాత్రం 10 మ్యాచ్‌ల్లో మూడు గెలిచి, 7 ఓడిపోయి చివరి స్థానంలో ఉంది.

ఇక, బెంగళూరులో ఈరోజు వర్షం పడే ఛాన్స్ తక్కువగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, చిన్నస్వామి మైదానం బ్యాట్స్‌మెన్లకు అనుకూలంగా ఉంటుంది. చిన్న బౌండరీ కారణంగా ఈ గ్రౌండ్ లో ఫోర్లు, సిక్సర్లు ఈజీగా కొట్టొచ్చు. ఇక్కడ స్పిన్ బౌలర్లకు కూడా పిచ్ నుంచి మంచి సపోర్ట్ దొరుకుతుందని క్రీడా నిపుణులు అంటున్నారు.

అయితే, చిన్నస్వామి స్టేడియంలో ఇప్పటి వరకు మొత్తం 88 ఐపీఎల్ మ్యాచ్‌లు జరగ్గా.. ఇందులో 37 మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్స్ గెలవగా.. సెకండ్ బ్యాటింగ్ చేసి జట్లు ఏకంగా 47 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. అంటే ఈ మైదానంలో ఛేజింగ్ కే ఎక్కువ లాభదాయకమని క్రీడా విశ్లేషకులు చెప్పకొస్తున్నారు. ఇక ఇవాళ్టి మ్యాచులో గూగుల్ లో గెలుపు అంచనా ప్రకారం చూస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కి 55 శాతం గెలిచే ఛాన్స్ ఉండగా.. గుజరాత్ టైటాన్స్ జట్టుకు 45 శాతం అవకాశం ఉంది.

ఇరు జట్ల అంచనా:

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లీ, ఫాఫ్ డు ప్లెసిస్ ( కెప్టెన్ ), విల్ జాక్స్, రజత్ పాటిదార్, గ్లెన్ మాక్స్‌వెల్, కామెరాన్ గ్రీన్, దినేష్ కార్తీక్ ( వికెట్ కీపర్), మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, యశ్ దయాల్, మహ్మద్ సిరాజ్ ఉన్నారు.

గుజరాత్ టైటాన్స్: వృద్ధిమాన్ సాహా ( వికెట్ కీపర్), శుభమాన్ గిల్ ( కెప్టెన్ ), సాయి సుదర్శన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షారుక్ ఖాన్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, నూర్ అహ్మద్, సందీప్



## రేపు దేశవ్యాప్తంగా NEET పరీక్ష

దేశవ్యాప్తంగా మెడికల్ UG కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే NEET ప్రవేశ పరీక్ష ఆదివారం జరగనుంది. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది హాజరుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1.30లోపు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలి. ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. ఫుల్ స్లీవ్ షర్టులు ధరించరాదు. పూలు, ఆభరణాలు కూడా పెట్టుకోకూడదు.



## వైసీపీకి షాక్ ఇస్తున్న మరో సర్వే సంస్థ

ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందడి నెలకొంది. ఏ రాష్ట్రంలోనైనా ఎన్నికలు వస్తే సర్వే సంస్థలకు కూడా చేతినిండా పని ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ సర్వే సంస్థ విడుదల చేసిన ఫలితాలు వైసీపీకి షాక్ ఇచ్చేలా ఉన్నాయి. ఈ సర్వే సంస్థ చెప్పిన వివరాల ప్రకారం చూసుకుంటే.. కూటమి ఖచ్చితంగా గెలుపొందే స్థానాలు 114 అని, ఎడ్జ్‌లో ఉన్న స్థానాలు 36 అని పేర్కొంది. వైసీపీ ఖచ్చితంగా గెలుపొందే స్థానాలు- 11 అని, ఎడ్జ్ లో ఉన్న స్థానాలు- 14 అని పేర్కొంది.



## పిఠాపురంలో రూ.17 కోట్ల విలువైన బంగారం పట్టివేత

పిఠాపురంలో రూ.17 కోట్ల విలువైన బంగారంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గొల్లప్రోలు టోల్‌ప్లాజా వద్ద ఎస్ఎస్‌టీ బృందం తనిఖీలు చేపట్టింది. విశాఖ నుంచి కాకినాడ వెళ్తున్న వాహనంలో బంగారం, వెండి వస్తువులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు అధికారులు వస్తువులను సీజ్ చేసి కాకినాడ జిల్లా ఖజానా కార్యాలయానికి తరలించారు.




## ఘోర ప్రమాదం.. ఐదుగురు మృతి

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముస్సోరీ-డెహ్రాడూన్ రహదారిలోని ఝరిపానీ రోడ్‌లో కారు అదుపు తప్పి లోతైన గుంటలో పడింది. ఈ దుర్ఘటనలో నలుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి మృతి చెందారు. పోలీసులు, ఫైర్ సర్వీస్, SDRF బృందాలు అక్కడకు చేరుకున్నాయి. మరో అమ్మాయిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. వీరంతా డెహ్రాడూన్‌లోని ఐఎంఎస్ కాలేజీలో చదువుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

## పెన్షన్ డబ్బుల కోసం కన్న తండ్రినే చంపాడు!

పెన్షన్ డబ్బుల కోసం గొడవపడి ఓ వ్యక్తి కన్న తండ్రినే హతమార్చాడు. ఈ ఘటన కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో చోటు చేసుకుంది. దర్గాలయ్య అనే వ్యక్తికి నిన్న పింఛన్ డబ్బులందాయి. పింఛన్ డబ్బుల కోసం దర్గాలయ్యకు అతని కుమారుడు నాగశేషులుకు గొడవ జరిగింది. మద్యం మైకంలో ఉన్న నాగశేషులు.. తండ్రి దర్గలయ్యపై కర్రతో దాడి చేసి చంపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజస్థాన్ మంత్రికి హత్యా బెదిరింపులు



రాజస్థాన్‌కు చెందిన ఓ మంత్రికి హత్య బెదిరింపులు వచ్చాయి. బీజేపీ హయాంలోని భజన్‌లాల్ శర్మ కేబినెట్‌లో గిరిజన శాఖ మంత్రిగా ఉన్న బాబులాల్ ఖరాడీని చంపేస్తామంటూ కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ మేరకు ఆయన్ను ఇన్‌స్టా ద్వారా బెదిరించారు.ఈ బెదిరింపులపై మంత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ఈ బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. గిరిజనులను హిందూ మతంలోకి మారుస్తున్నారని ఆరోపిస్తూ మంత్రిని చంపేస్తానని గుర్తు తెలియని వ్యక్తి బెదిరించినట్లు చెప్పారు. ఈ మేరకు సదరు వ్యక్తిపై ఉదయ్‌పూర్‌లోని కొద్దా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో దారుణం.. ఆస్తి కోసం భర్తను ఇనుప గొలుసులతో కట్టేసిన భార్య



హైదరాబాద్ శివార్లలోని ఘట్‌కేసర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం ఓ మహిళ తన భర్తను ఇనుప గొలుసుతో కట్టేసి చిత్రహింసలకు గురిచేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం పోలీసులకు తెలియడంతో ఆయనకు విముక్తి లభించింది.

ఘట్‌కేసర్‌లోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన భారతమ్మ, పత్తి నరసింహ భార్యాభర్తలు. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. సెంట్రింగ్ కాంట్రాక్టర్ అయిన నరసింహ తన భార్య పేరుతో ఉన్న స్థలంలో నరసింహ ఇంటి నిర్మాణం చేపట్టారు. దీనికోసం చేసిన అప్పులు తీర్చేందుకు నరసింహ తన పేరుపై ఉన్న మరో స్థలం అమ్ముతానని భార్యకు చెప్పారు.దీంతో దంపతుల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో సంవత్సరం క్రితం ఆయన ఇల్లు వదిలి వెళ్లిపోయారు. అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదు.

## బ్రెజిల్‌లో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి 37 మంది మృతి



బ్రెజిల్‌లో వాతావరణం భిన్నంగా ఉన్నది. దక్షిణాది రాష్ట్రం రియో గ్రాండే డుసుల్‌లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఆ రాష్ట్రంలో మట్టిచరియలు విరిగిపడ్డాయి. ఆ ఘటన వల్ల 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 74 మంది ఆచూకీ లేకుండాపోయారు. ప్రస్తుతం ఆ రాష్ట్రవ్యాప్తంగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇండ్లు, బ్రిడ్జిలు కూలిన ప్రదేశాల్లో శిథిలాలను తొలగిస్తున్నారు. విచిత్ర వెదర్ వల్ల పరిస్థితులు అదుపు తప్పినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఎడుర్డో లీట్ తెలిపారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాలకు సాయాన్ని అందించనున్నట్లు అధ్యక్షుడు లుజ్ ఇనాసియో లులా డ సిల్వా తెలిపారు. ఫెడరల్ దళాలు సహాయ కార్యక్రమాల్లో మునిగాయి. 12 విమానాలు, 45 వాహనాలు, 12 బోట్లను రంగంలోకి దించారు. సుమారు 700 మంది సైనికులు రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు. మట్టిచరియల వల్ల అనేక ప్రాంతాలు మట్టిదిబ్బలుగా మారాయి. చాలా ప్రదేశాల్లో వాహనాలన్నీ ఆ మట్టిలో మునిగిపోయాయి. ఇండ్లు కోల్పోయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆహారం, నీరు అందిస్తున్నారు. స్థానిక గుయిబా నది ఉప్పొంగుతోంది. డేంజర్ లెవల్స్ దాటి నీరు ప్రవహిస్తోంది.

## భార్యతో అసహజ శృంగారం అత్యాచారం కాదు

### మధ్యప్రదేశ్ హైకోర్టు

వైవాహిక అత్యాచార ప్రస్తావన భారతీయ చట్టాల్లో లేదన్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. భార్యతో అసహజ శృంగారాన్ని అత్యాచారంగా పరిగణించలేమని పేర్కొంది. 2019 నాటి కేసులో బుధవారం ఈ మేరకు తీర్పు వెలువరించింది. భర్త తనతో పలుమార్లు అసహజ శృంగారంలో పాల్గొన్నాడంటూ ఓ మహిళ 2019లో కేసు పెట్టింది. ఇందుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ మహిళ భర్త మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాడు. సెక్షన్ 377 ప్రకారం భార్యాభర్తల మధ్య అసహజ శృంగారం అత్యాచారం కింద పరిగణించలేమని అతడి లాయర్ వాదించారు.

## అందాలు ఒలకబోస్తున్న శ్రద్ధాదాస్



హీరోయిన్ గా సినిమాలు చేసి ఆతర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారిపోయింది శ్రద్ధా దాస్. ఈ చిన్నది చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించి మెప్పించింది. తన అందాలతో కుర్రాళ్లను కట్టిపడేసింది శ్రద్ధా దాస్. ఈ చిన్నది నటించిన సినిమాల్లో ప్రభాస్ డార్లింగ్ శ్రద్ధా దాస్ కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఈ సినిమాలో ప్రభాస్ ను ప్రేమించే యువతిగా నటించింది. ఆ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది శ్రద్ధా దాస్. ఆతర్వాత ఆర్య 2 సినిమాలో నటించింది ఈ సినిమాలో తన అందాలతో కవ్వించింది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను మెప్పించింది శ్రద్ధా దాస్. ఈ సినిమా తర్వాత ఈ చిన్నదానికి అవకాశాలు పెరిగాయి. చాలా సినిమాల్లో కీలక పాత్రలతో పాటు గ్లామర్ రోల్స్ చేసింది శ్రద్ధా దాస్.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# రోహిత్ వేముల కేసు మరో మలుపు

## ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని తేల్చిన పోలీసులు




రోహిత్ వేముల కేసు మరో మలుపు తిరిగింది. అతడి ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని పోలీసులు తేల్చడంతో HCUలో ఆందోళనలు మొదలయ్యాయి. అటు రోహిత్ వేముల తల్లి కూడా ఈ కేసుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఈ కేసును రీ ఓపెన్ చేయాలని తెలంగాణ డీజీపీ నిర్ణయించారు. దీంతో ఈ అంశం మరోసారి దుమారం రేపుతోంది. రోహిత్ వేముల ఆత్మహత్యకు అతడు తప్ప మరెవరూ కారణం కాదని, సాక్ష్యాధారాలు లభించలేదు గనుక కేసు మూసివేయడమైనది.. అంటూ ఎనిమిదేళ్ల న్యాయపోరాటానికి ఫుల్‌స్టాప్ పెట్టేశారు పోలీసులు. అప్పటి HCU వీసీ అప్పారావుకు ఈ కేసుతో సంబంధం లేదని తేల్చారు పోలీసులు. అంతేకాదు రోహిత్ వేముల ఎస్సీ కాదని పోలీసులు రిపోర్ట్ ఇచ్చారు. అయితే ఈ కేసును రీ ఓపెన్ చేయాలని తెలంగాణ డీజీపీ నిర్ణయించారు. అటు రోహిత్ వేముల తల్లి కూడా ఈ కేసుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని కోర్టు తేల్చడంతో HCUలో విద్యార్థులు కూడా ఆందోళనలు దిగుతున్నారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. 2016 జనవరి 17న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య ఘటన దేశం మొత్తాన్ని ఇటు వైపు చూసేలా చేసింది. దళితుల హక్కుల కోసం పోరాడుతున్నాడన్న కారణంతో అతడిపై వేధింపులకు పాల్పడి, ఆత్మహత్యకు ప్రేరేపించారు అనేది ఆరోపణ. ఎనిమిదేళ్లుగా సాగిన దర్యాప్తును ముగింపు దశకు తీసుకొచ్చి.. ఆధారాల్లేని కారణంగా కేసు మూసివేస్తున్నట్లు కోర్టుకు విన్నవించుకున్నారు సైబరాబాద్ పోలీసులు. పీహెచ్‌డీ స్కాలర్‌గా తనకు రావల్సిన పాతికవేల స్టైపెండ్ ఆగిపోవడంతో మొదలైంది రోహిత్ వేముల వివాదం. అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ పేరుతో వేదికను ఏర్పాటు చేసి.. దళిత విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న రోహిత్‌ను యూనివర్సిటీ యాజమాన్యం వేధిస్తోందని స్నేహితులు ఆందోళన చేపట్టడం.. అదే సమయంలో ఏబీవీపీ లీడర్ సుశీల్‌కుమార్‌పై దాడి జరగడం వివాదం రేపింది. దీంతో యూనివర్సిటీ క్యాంపస్ కుల కొట్లాటలకు కేరాఫ్ అయ్యిందంటూ బండారు దత్తాత్రేయ హెచ్‌ఆర్‌డీ మినిస్ట్రీకి లేఖ రాశారు. ఆ వెంటనే రోహిత్‌తో పాటు మరో నలుగురిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ తతంగం జరిగిన నెలరోజుల తర్వాత రోహిత్ వేముల బలవన్మరణం చెందడం..! అప్పట్లో దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. యూనివర్సిటీల్లో దళిత విద్యార్థులపై వివక్షకు రోహిత్ వేముల ఉదంతం ఒక తార్కాణం అంటూ నిరసన మొదలైంది. నేషనల్ మీడియాలోనూ, స్టూడెంట్స్ యూనియన్స్‌లోనూ పెద్దఎత్తున కదలిక వచ్చింది. హైదరాబాద్‌కి వచ్చి మరీ రోహిత్ వేముల కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్‌గాంధీ.. దీన్ని జాతీయ రాజకీయ అంశంగా మార్చేశారు. దళితుల ఓటుబ్యాంకును దృష్టిలో ఉంచుకుని.. స్మృతి ఇరానీ మంత్రిత్వశాఖను కూడా మార్చేసింది మోదీ సర్కార్. ఆత్మహత్యకు ప్రేరేపించారన్న ఫిర్యాదుతో బీజేపీ నేతలపై, అప్పటి HCU వైస్ ఛాన్స్‌లర్ అప్పారావుపై కేసు నమోదు చేసి.. విచారణ ప్రారంభించారు పోలీసులు. కానీ.. గత ప్రభుత్వం కూడా వీళ్లకు ఈ కేసుతో సంబంధం లేదని తేల్చేసింది. 95 మంది సాక్షుల్ని విచారించి.. ఫోరెన్సిక్ రిపోర్ట్స్‌ని పరిశీలించి.. రోహిత్ వేముల ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని నిర్ధారణకు వచ్చి.. రెండునెలల కిందటే క్లోజర్ రిపోర్ట్ రెడీ చేశారు పోలీసులు. మే 3న తెలంగాణ హైకోర్టుకు సమర్పించారు. సో.. కథ పరిసమాప్తం. రోహిత్ వేముల ఎస్సీ కేటగిరీకి చెందినవాడు కాదని, తన కులానికి సంబంధించిన విషయంలోనే రోహిత్ మనస్తాపం చెందాడని, అందువల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాడని తేల్చారు పోలీసులు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారమే అప్పటి వీసీ రోహిత్‌పై చర్యలు తీసుకున్నారని, వేధింపులనేవి శుద్ధ అబద్ధమని రిపోర్టులో రాసిచ్చారు. కేసులో నిందితులైన మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, వీసీ అప్పారావు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతో పాటు అనేకమంది ఏబీవీపీ నేతలకు సైతం ఇదొక పెద్ద రిలీఫ్. అయితే ఈ కేసు మూసివేతను నిరసిస్తూ.. హెచ్‌సీయూలో ఆందోళనకు దిగారు విద్యార్థులు. దీంతో క్యాంపస్‌లో మళ్లీ టెన్షన్ వాతావరణం ఏర్పడింది. పోలీసుల వాదన పూర్తి అసంబద్ధం అంటోంది రోహిత్ కుటుంబం. 15 మంది సాక్షులు వాంగ్మూలం ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ.. ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్‌ని కలవనున్నాడు రోహిత్ సోదరుడు. మరోవైపు ఈ కేసును ఈ రీ ఓపెన్ చేయాలని తెలంగాణ డీజీపీ కూడా నిర్ణయించారు. ఈ కేసు పునర్విచారణ అనుమతి కోరుతూ కోర్టులో పిటిషన్ వేయనుంది తెలంగాణ పోలీస్‌శాఖ.

## త్రిష పుట్టిన రోజున విశ్వంభర పోస్టర్






## ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 12 కేజీల బంగారం, నాలుగు ఐఫోన్లు పట్టివేత

ఎన్నికల వేళ మహారాష్ట్ర ముంబైలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. వేర్వేరు కేసుల్లో పది కిలోలకుపైనే బంగారాన్ని, పలు విలువైన వస్తువులను ముంబై కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. త్రపతి శివాజీ హహారాజ్ ఎయిర్‌పోర్ట్‌లో మొత్తం 20 కేసుల్లో 12.74 కిలోల బంగారం పట్టుబడినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. బంగారంతోపాటు ఖరీదైన నాలుగు ఐఫోన్లను (15 ప్రో ఫోన్లను) కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బంగారాన్ని లోదుస్తులు, వాటర్ బాటిల్స్, శరీరంపై దొంగచాటుగా దాచి తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బంగారం, ఐఫోన్ల విలువ సుమారు రూ.8.37 కోట్లకుపైమాటే అని అంచనా. ఈ మేరకు కేసు నమోదు చేసిన కస్టమ్స్ అధికారులు.. ఐదుగురు ప్రయాణికుల్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.





## లోయలో పడిన కారు.. ఐదుగురు మృతి.. ఒకరికి గాయాలు

ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీ-డెహ్రాడూన్ రహదారిపై శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ముస్సోరీ-డెహ్రాడూన్ రహదారిపై చునాఖల్ సమీపంలో శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో కారు అదుపు తప్పి లోతైన గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, ఓ బాలిక తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఝరిపానీ రోడ్డులోని పానివాలే బ్యాండ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. అయితే, ఇప్పుడు ముస్సోరీ రోడ్ హస్డేలో మొత్తం ఆరుగురు మరణించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విద్యార్థులంతా ఓ కళాశాల విద్యార్థులు. కారులో మొత్తం ఆరుగురు ఉన్నారు. ఈ ప్రమాదంపై సిటీ కొత్వాల్ అరవింద్ చౌదరి మాట్లాడుతూ చునాఖల్ సమీపంలోని కాలువలో పడి కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారని తెలిపారు. గాయపడిన మరో ముగ్గురిని కాలువలో నుంచి బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా, మరో ఇద్దరు మరణించారు. ఓ యువకుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారులో నలుగురు యువకులు, ఇద్దరు మహిళలు సహా ఆరుగురు ఉన్నారని చౌదరి తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ఐదుగురిలో నలుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉండగా, ఒక అమ్మాయి ప్రమాదంలో గాయపడింది.



## మీరు దానిని ఎప్పటికీ కోల్పోకండి

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్యం కారణంగా కొంతకాలం నటనకు విరామం ఇచ్చిన విషయం తెలిసిందే. మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సామ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఇక గత కొంతకాలంగా ఈ వ్యాధికి రకరకాల ప్రకృతి చికిత్సలు తీసుకుంటున్న సామ్. చికిత్సలో భాగంగా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ.. చిల్ అవుతోంది. రీసెంట్‌గా యూరప్ ట్రిప్‌కి వెళ్లిన సామ్ అక్కడే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంది. అయితే తాజాగా సామ్ పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సమంత జోడియాక్ సైన్ (రాశిఫలం) వృషభరాశి అన్న విషయం తెలిసిందే. తాజాగా తన రాశిపై పోస్ట్ పెట్టింది. 'మీరు వృషభరాశిని ఎప్పటికీ కోల్పోకండి' అంటూ ఓ కోట్ షేర్ చేసింది. వృషభ రాశి ఉన్నవారు వెనకడుగు వేయని మనస్తత్వం కలిగి ఉండి ధైర్యంగా ఉంటారని తెలిపింది. దీంతో ప్రస్తుతం సమంత షేర్ చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. యాక్షన్ థ్రిల్లర్ 'సిటాడెల్' తర్వాత సమంత ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. దీంట్లో వరుణ్ ధావన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది సమంత. విదేశీచిత్రం 'చెన్నై స్టోరీస్' కూడా ఆమె సంతకం చేసింది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## విజయ్ దేవరకొండతో దిల్ రాజు మరో సినిమా ఖరారు

మన టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "ది ఫ్యామిలీ స్టార్" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన ఈ చిత్రం అనుకున్న రేంజ్ అంచనాలు అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాని దిల్ రాజు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా వసూళ్లు పెద్దగా రాబట్టలేదు. అయినా కూడా దిల్ రాజు విజయ్ దేవరకొండతో మరో సినిమా చేస్తున్నట్టుగా పలు రూమర్స్ రావడం ఆసక్తిగా మారింది. అయితే ఇప్పుడు అఫీషియల్ గా ఈ సినిమాపై క్లారిటీ వచ్చేసింది. ఈ చిత్రాన్ని యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్నట్టుగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్ క్లారిటీ అందించారు. ఇది దిల్ రాజు నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో 59వ సినిమాగా రాబోతున్నట్టుగా తెలియజేసారు. ఓ పరాజయం తర్వాత విజయ్ ని నమ్మి దిల్ రాజు సినిమా వెంటనే అనౌన్స్ చేయడం ఇక్కడ గమనార్హం దీనితో విజయ్ మార్కెట్ పై తనకి ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవాలి. ఇక ఈ సినిమా సంబంధించి ఈ మే 9న మరిన్ని వివరాలు అందిస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు.